వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 348 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | వెల : రూ 10/-

## కొమ్మూరు ప్రతాపరెడ్డి (కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే)గారిని కలిసిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి (రిటైర్డ్ జడ్జి) తరిగొప్పుల అమరేందర్ హైకోర్టు న్యాయవాది



**ప్రజా స్వేచ్ఛ రంగారెడ్డి జిల్లా..**

మంగళవారం రోజున కొమ్మూరు ప్రతాపరెడ్డి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు , ( మాజీ ఎమ్మెల్యే) గారిని తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు మరియు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి టీపీసీ సెల్ లీగల్ ఆర్టిఐ కన్వీనర్ తెలంగాణ హైకోర్టు న్యాయవాది వీరు ఇరువురు కలిసి శ్రీ కొమ్మూరి ప్రతాపరెడ్డి గారిని పుష్పగుచ్ఛంతో శాలువాతో సత్కరించడం జరిగింది.



వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




| హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 348 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | జూలై 2025 | వెల : రూ 10/- |
|---|---|---|---|---|---|






## పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో

# భారీ పేలుడు

**12 మంది మృతి, 26 మందికి గాయాలు..?**

### పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం**



హైదరాబాద్ -
సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం

-మిగతా 3 లో


- శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు
- వెంటనే సహాయక చర్యలకు దిగిన అధికారులు
- మంటలు చెలరేగి 12 మంది దుర్మరణం
- ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనం
- వివిధ ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

సంగారెడ్డి
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సీగాచి కెమికల్స్ పరిశ్రమలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో భారీ పేలుడు సంభవించడంతో పరిశ్రమ తునాతునకలైపోయింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 9

-మిగతా 3 లో







## షరతులకు రెండు దేశాలు ఓకే..

- జులై 8 నాటికి భారత్–అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ప్రకటన..!

న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ
ఎంతో ఆసక్తిగా ఎదరుచూస్తున్న భారత్–అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని జులై 8 నాటికి ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఒప్పందానికి సంబంధించిన అన్ని నిబంధనలను ఇరుపక్షాలూ అంగీకరించినట్లు ప్రభుత్వ వర్గాల సమాచారం. రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాలపై అదనపు సుంకాలు ప్రకటించిన విషయం

-మిగతా 3 లో

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్

# రాజీనామా

- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
- నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారు
- పార్టీ ఎదగడం ఇష్టంలేని వాళ్లే బీజేపీలో ఎక్కువ
- అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నా
- మీకో దండం...మీ పార్టీకో దండం అంటూ వ్యాఖ్యలు



హైదరాబాద్, - ప్రజా స్వేచ్ఛ
పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల పక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను

-మిగతా 3 లో



## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

**నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా**
**అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పిసిసి చీఫ్ మహేష్**

హైదరాబాద్,- ప్రజా స్వేచ్ఛ
కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో

-మిగతా 3 లో




## అది పార్టీ హైకమాండ్ చేతిలో ఉంది..

- కర్ణాటకలో సీఎం మార్పుపై ఖర్గే

న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ
కర్ణాటక లో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. కర్ణాటక రాజధాని బెంగళూరు లో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు.ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం

-మిగతా 3 లో



## ఢిల్లీలో కృత్రిమ వర్షానికి ఏర్పాట్లు..

- వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే జులై 4 నుంచి 11 మధ్య కృత్రిమ వర్షం

న్యూఢిల్లీ,- ప్రజా స్వేచ్ఛ
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని నగరంలో తొలిసారిగా కృత్రిమ వర్షం కురిపించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే జులై 4 నుంచి 11 మధ్య కృత్రిమ వర్షం కురిపించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించిన సాంకేతిక కార్యకలాపాలను ఐఐటీ కాన్పూర్

-మిగతా 3 లో

## బీసీలంటేనే కాంగ్రెస్ పార్టీ

- సీఎం రెడ్డి అయితే..అధ్యక్షుడు బీసీ
- బీజేపీ బీసీలను వంచిందన్న పొన్నం



హైదరాబాద్- ప్రజా స్వేచ్ఛ
బీజేపీ పార్టీ బీసీల వ్యతిరేకని మరోసారి నిరూపించుకుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముగ్గురు బీసీ ఎంపీలు ఉన్నా.. అలాగే అనేకమంది బీసీ సీనియర్ నేతలు ఉన్నా సరే..,

-మిగతా 3 లో

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు..

**ఖరారు చేసిన అధిష్ఠానం!**




హైదరాబాద్ - ప్రజా స్వేచ్ఛ .
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి వారసుడు ఎవరనే దానిపై సస్పెన్స్ వీడింది. తదుపరి అధ్యక్షుడిపై పార్టీ అధిష్ఠానం స్పష్టతనిచ్చింది. మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరును ఖరారు చేసింది. అధ్యక్ష పదవి కోసం జరుగుతున్న ఎన్నికల్లో

-మిగతా 3 లో

# అండమాన్ సముద్రంలో వరుస భూకంపాలు..

-గంటల వ్యవధిలోనే మూడుసార్లు కంపించిన భూమి



అండమాన్-- ప్రజా స్వేచ్ఛ

అండమాన్ సముద్రం లో వరుస భూకంపాలు సంభవించాయి. నిన్న ఉదయం నుంచి ఏకంగా మూడు సార్లు భూ ప్రకంపనలు నమోదయ్యాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4 కంటే ఎక్కువగానే ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు పేర్కొంది.తొలుత సోమవారం ఉదయం 10:09 గంటల సమయంలో భూమి కంపించింది. భూకంపం తీవ్రత 4.7గా నమోదైంది. ఆ తర్వాత గంటన్నరకే అంటే ఉదయం 11:22కు మరోసారి భూమి కంపించింది. అప్పుడు భూకంపం తీవ్రత 4.6గా నమోదైంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12:06కి మరోసారి భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. 4.7తీవ్రతతో కంపించినట్లు ఎన్సీఎస్ వెల్లడించింది. వరుస ప్రకంపనలతో సముద్రంలో అల్లకల్లోలం నెలకొంది. కెరటాలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. తీర ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు తెలిసింది. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించి ఇప్పటి వరకూ ఎలాంటి సమాచారం లేదు. ఈ నెల 25న కూడా అండమాన్ సముద్రంలో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలు పై భూకంపం తీవ్రత 4.2గా నమోదైంది.

# ఆఫ్ఘన్ సరిహద్దును మూసివేసిన పాకిస్తాన్



పెషావర్- ప్రజా స్వేచ్ఛ

భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తాన్‌తో తన ప్రధాన సరిహద్దును తాత్కాలికంగా మూసివేసింది. శనివారం ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని ఉత్తర వజీరిస్తాన్ జిల్లాలో జరిగిన ఆత్మాహుతి దాడి, సరిహద్దు ప్రాంతంలో ఘర్షణల కారణంగా గులాం ఖాన్ సరిహద్దును మూసివేసింది. శనివారం జరిగిన ఆత్మాహుతి దాడిలో 13 మంది భద్రతా సిబ్బంది మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. పాకిస్తాన్ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించమని మాత్రమే సూచించిందని ఆఫ్ఘన్ ప్రభుత్వ తాత్కాలిక సరిహద్దు దళ ప్రతినిధి అబ్దుల్లా ఫరూఖీ తెలిపారు.

# బంగ్లాదేశ్‌లో హిందూ మహిళపై అత్యాచారం..

- స్థానిక రాజకీయ నేత అరెస్ట్



ఢాకా-- ప్రజా స్వేచ్ఛ

బంగ్లాదేశ్ లో దారుణ ఘటన వెలుగు చూసింది. 21 ఏళ్ల హిందూ మహిళ పై స్థానిక రాజకీయ నేత ఒకరు అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనకు వ్యతిరేకంగా ఢాకా విశ్వవిద్యాలయరొ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. నిందితులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో ప్రధాన నిందితుడితోపాటు మరో ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ ఘటన జూన్ 26న చోటు చేసుకుంది. ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) సభ్యుడు 38 ఏళ్ల ఫిరోజ్ అలీ రాత్రి 10 గంటల ప్రాంతంలో ఒంటరిగా ఉన్న మహిళ ఇంటికి వెళ్లి తలుపుకొట్టాడు. ఆమె తలుపు తీసేందుకు నిరాకరించడంతో తోసుకుని వెళ్లి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాధితురాలి కేకలు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. నిందితుడిని పట్టుకుని చితకబాదారు. అయితే, వారి నుంచి అలీ తప్పించుకుని పారిపోయాడు. ఈ ఘటనపై బాధితురాలు జూన్ 27న పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న మురాద్‌నగర్ పోలీసులు.. ఉదయం 5 గంటలకు ఢాకాలోని సయదాబాద్ ప్రాంతంలో ఫిరోజ్ అలీని అరెస్టు చేశారు. అతడితోపాటు మరో ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ అమానుష ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఢాకా యూనివర్సిటీ విద్యార్థులు వీధుల్లోకి వచ్చి భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. 'డైరెక్ట్ యాక్షన్' తీసుకోవాలంటూ నినాదాలతో హోరెత్తించారు. మరోవైపు, బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ప్రభుత్వం అధికారం కోల్పోయినప్పటి నుంచి హిందూ మైనారిటీలపై దాడులు పెరిగాయని స్థానికంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# మస్క్ అద్భుతమైన వ్యక్తి.. ఆ విషయంలోనే మా మధ్య విభేదాలు

డొనాల్డ్ ట్రంప్



న్యూఢిల్లీ -- ప్రజా స్వేచ్ఛ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య విభేదాలు నెలకొన్న విషయం తెలిసిందే. అయితే, మస్క్‌తో విభేదాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్లు విషయంలోనే ఇద్దరి మధ్య విభేదాలు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మస్క్‌పై అధ్యక్షుడు ప్రశంసలు కురిపించారు.ఫాక్స్ న్యూస్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. 'మస్క్ అద్భుతమైన వ్యక్తి. తెలివైనవారు. ప్రభుత్వానికి సంబంధించిన వివిధ విషయాల్లో ఆయన చాలా బాగా పనిచేశారు' అంటూ ప్రశంసించారు. ఎలక్ట్రిక్ వాహన పన్ను క్రెడిట్ రద్దు నిర్ణయంపై మస్క్ కలత చెందారని అధ్యక్షుడు తెలిపారు. అది అతడికి కఠిన నిర్ణయమే అయినప్పటికీ.. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ కారును కొనాలని తాను కోరుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, ఇటీవలే ట్రంప్ యంత్రాంగం తెచ్చిన 'బిగ్ బ్యూటీఫుల్ బిల్లు'ను మస్క్ వ్యతిరేకించడంతోనే ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ బిల్లు విషయంలో ట్రంప్‌పై మస్క్ నేరుగానే విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను అభిశంసించి, ఆ స్థానంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌ను అధ్యక్షుడిగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్ పేరుందని, అందుకే దానిని ఆయన బయటపెట్టడం లేదంటూ సంచలన ఆరోపణలు చేశారు. బిగ్ బ్యూటిఫుల్ బిల్ వ్యవహారంలో మస్క్ తీరుతో తాను విసిగిపోయానంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అంతేకాదు, 'మా బడ్జెట్‌లో నిధులను, బిలియన్ల కొద్దీ డాలర్లను ఆదా చేయాలంటే సులభమైన మార్గం ఎలాన్ మస్క్‌కు ఇచ్చిన ప్రభుత్వ సబ్సిడీలను, కాంట్రాక్టులను రద్దు చేయడమే' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనతో టెస్లా షేర్లు 14.3 శాతం నష్టపోయి, 150 బిలియన్ డాలర్ల సంపద ఆవిరైంది. ఒకే రోజు ఇంత గరిష్ట స్థాయిలో నష్టపోవడం టెస్లా చరిత్రలో ఇదే ప్రథమం. ఇది జరిగిన కొద్ది సేపటికి ట్రంప్‌ను అధ్యక్ష పదవి నుంచి అభిశంసించాలంటూ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.

# జిన్‌పింగ్‌కి పదవీగండం!..

-అధ్యక్ష మార్పు జరగొచ్చంటూ చైనాలో జోరుగా ఊహాగానాలు

-రెండు వారాలుగా బయటకు కనిపించని చైనా ప్రెసిడెంట్



న్యూఢిల్లీ,- ప్రజా స్వేచ్ఛ

ఈ ఏడాది మే 20 నుంచి జూన్ 5 వరకు రెండు వారాల పాటు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రజలకు కనిపించకుండా పోవడంతో అధ్యక్ష మార్పు జరగవచ్చన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. ఇటువంటి అదృశ్యాలు అనూహ్యం కానప్పటికీ అధికారాలను కత్తిరించి, నామమాత్రంగా మిగిల్చి ప్రముఖ నాయకులను పక్కకు తప్పించడం చైనా చరిత్రలో సర్వసాధారణమని నిఘా వర్గాలు సీఎన్ఎన్-న్యూస్18కి తెలిపాయి.జిన్‌పింగ్ భావ వ్యక్తీకరణలు తగ్గిపోవడం, గతంలో పదవీచ్యుతులైన పార్టీ సీనియర్ సభ్యులు తిరిగి ప్రత్యక్షం కావడం అధికార మార్పిడికి సూచనలు కావచ్చని ఆ వర్గాలు అభిప్రాయపడ్డాయి. గతంలో చైనీస్ కమ్యూనిస్టు పార్టీ(సీపీపీ) ముగ్గురు ప్రముఖ నాయకులను ఇదే పద్ధతిలో పక్కకు తప్పించడం, వారిని లాంఛనంగా పదవి నుంచి బర్తరఫ్ చేయకుండా అధికారాలను కత్తిరించి ఉత్సవ విగ్రహాలుగా మార్చడాన్ని ప్రస్తావించాయి.

# పెరిగిన రైలు చార్జీలు.. జూలై 1 నుంచి అమల్లోకి




న్యూఢిల్లీ -- ప్రజా స్వేచ్ఛ

రైలు టికెట్ చార్జీలు స్వల్పంగా పెరిగాయి. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ తరగతి టికెట్ చార్జీలను కిలోమీటరుకు 1 పైసా వంతున, అన్ని ఏసీ తరగతుల టికెట్ చార్జీలను కిలోమీటరుకు 2 పైసల వంతున రైల్వే శాఖ పెంచింది. జూలై 1వ తేదీ నుంచి ఈ ధరలు అమల్లోకి రానున్నట్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతిపాదిత చార్జీల పెంపుపై రైల్వే శాఖ అధికారులు జూన్ 24న సూచనప్రాయంగా వెల్లడించారు. అయితే, రైళ్లు, తరగతి క్యాటగిరీల చార్జీల పట్టికని సోమవారం అధికారికంగా రైల్వే శాఖ ప్రకటించింది. రోజువారీ ప్రయాణికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సబర్బన్ రైళ్ల చార్జీలు, నెలవారీ సీజన్ టికెట్లలో ఎటువంటి మార్పులు చేయలేదు. సాధారణ రెండవ తరగతి చార్జీలను 500 కిలోమీటర్ల దూరం వరకు పెంచలేదు.ఆపైన ప్రతి కిలోమీటరుకు అర్ధపైసా వంతున పెంచారు. సాధారణ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ప్రయాణికులు కిలోమీటరుకు అర్ధపైసా చొప్పున జూలై 1 నుంచి అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. చార్జీల పెంపుదల రాజధాని, శతాబ్ది, దురంతో, వందే భారత్, తేజస్, హమ్‌సఫర్, అమృత్ భారత్, మహామాన, గతిమాన్, అంత్యోదయ, జన శతాబ్ది, యువ ఎక్స్‌ప్రెస్, ఏసీ విస్టాడోమ్ కోచ్‌లు, అనుభూతి కోచ్‌లు, సాధారణ నాన్-సబర్బన్ సర్వీసులకు క్లాసుల వారీగా వర్తిస్తుంది. జూలై 1 కన్నా ముందు జారీ అయిన టికెట్లు పాత చార్జీలతోనే చెల్లుబాటు అవుతాయి. రిజర్వేషన్ చార్జీలు, సూపర్‌ఫాస్ట్ సర్‌చార్జీలు, ఇతర చార్జీలలో ఎటువంటి మార్పులు లేవని రైల్వే శాఖ తెలిపింది. నిబంధనల ప్రకారం జీఎస్‌టీ ఉంటుందని రైల్వే శాఖ పేర్కొంది. మరోవైపు తత్కాల్ టికెట్ బుకింగ్‌కు ఆధార్ వివరాల నమోదును తప్పనిసరి చేసింది.

# జలపాతంపైన నీటిలో జారిపడిన మహిళలు..

తర్వాత ఏం జరిగిందంటే?



పాట్నా - ప్రజా స్వేచ్ఛ

జలపాతంపైన ఉన్న రాళ్లపై ఆరుగురు మహిళలు ఉన్నారు. ఇంతలో ఒక్కసారిగా ఎగువ నుంచి నీటి ఉధృతి పెరిగింది. దీంతో ఆ మహిళలు అక్కడ నుంచి బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. ముగ్గురు జారి నీటిలో పడ్డారు. జలపాతం వైపు కొట్టుకుపోతున్న వారిని అక్కడున్న వారు కాపాడారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని గయా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లంగురియా జలపాతం అందాలు ఆస్వాదించేందుకు ఆదివారం కొంత మంది సందర్శకులు అక్కడకు వచ్చారు.కాగా, జలపాతంపైన ఉన్న రాళ్లపైకి ఆరుగురు మహిళలు చేరుకున్నారు. అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఇంతలో ఉన్నట్టుండి కొండ ఎగువ నుంచి నీటి ఉధృతి పెరిగింది. గమనించిన ఒక మహిళ వెంటనే బండరాయిని దాటి గట్టుకు చేరుకున్నది. మరో ముగ్గురు మహిళలు కూడా ఆమె మాదిరిగానే బయటకు వచ్చేందుకు ప్రయత్నించారు. అయితే రాళ్లు దాటే క్రమంలో పట్టుతప్పి నీటిలో పడ్డారు. మరోవైపు ముగ్గురు మహిళలు నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా అక్కడున్న వారు వెంటనే స్పందించి వారిని కాపాడారు. ఐదో మహిళను అవతల గట్టు నుంచి రక్షించారు. జలపాతంపైన నీటి ప్రవాహంలో చిక్కుకున్న ఆరో మహిళను కూడా కొంతసేపటి తర్వాత స్థానికులు కాపాడారు.కాగా, జలపాతం అంచువైపు కొట్టుకుపోతున్న ఆ మహిళలను స్థానికులు తక్షణం రక్షించడంతో అదృష్టవశాత్తు వారు ప్రాణాలతో బయటపడ్డారు. లంగురియా జలపాతం వద్ద ఇంత భారీ నీటి ప్రవాహాన్ని చూడటం ఇదే మొదటిసారి అని స్థానికులు తెలిపారు. మహిళలను కాపాడిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు

(మొదటి తరువాయి)

గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 12 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఐదుగురు కార్మికులు మంటల్లో సజీవదహనమయ్యారు. మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 15 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

(మొదటి తరువాయి)

అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనన్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.

పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు.

## అది పార్టీ హైకమాండ్ చేతిలో ఉంది..

(మొదటి తరువాయి)

జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్‌ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడం చర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.ద

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు..

(మొదటి తరువాయి)

నామినేషన్ వేయాలని పార్టీ హైకమాండ్ ఆయనను ఆదేశించింది. దీంతో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎంపీ ఈటల రాజేందర్ పేరు ప్రకటించడం లాంఛనమేనన్న ప్రచారం జరిగింది. అయితే రామచందర్‌రావు వైపే పార్టీ అగ్రనాయకత్వం మొగ్గుచూపింది.

**ఆయన స్వస్థలం నల్లబండగూడెం..**

కోదాడ : రాంచందర్‌రావు స్వస్థలం కోదాడ మండలం నల్లబండగూడెం. ఆయన తండ్రి ఎన్‌వీ రాధాలక్ష్మణరావు ఉస్మానియా ఇంజినీరింగ్ కళాశాలలో ఆచార్యుడిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందారు. రామచంద్ర రావు 1980–85 మధ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏబీవీపీ విద్యార్థి సంఘ నాయకుడుగా పని చేసి.. అంచెలంచెలుగా ఎదిగారు. ఓయూ లా కళాశాల విద్యార్థి సంఘ ఎన్నికల్లో జనరల్ సెక్రటరీగా గెలుపొందారు. ఆ తర్వాత బీజేపీలో కీలకపాత్ర పోషించారు. ఇంగ్లిష్, హిందీలో మంచి పట్టున్న రామచంద్రరావు పట్టభద్రుల ఎమ్మెల్సీగా హైదరాబాద్ –రంగారెడ్డి– మెదక్ నియోజకవర్గాల నుంచి గెలుపొంది నిరుద్యోగ సమస్య పరిష్కానికి కృషి చేయడంతోపాటు రాష్ట్రంలోని పలు సమస్యలపై శాసనమండలిలో తన గళం వినిపించారు.

## బీసీలంటేనే కాంగ్రెస్ పార్టీ

(మొదటి తరువాయి)



అలాగే బీజేపీ అధ్యక్షుడు కావడానికి అన్ని అర్హతలు ఉన్నవారికి అధ్యక్ష పదవి ఇవ్వలేదని మండిపడ్డారు. గతంలో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి కనీసం సభాపక్ష నాయకుడుని కూడా బీసీలకు ఇవ్వలేదని ఆగ్రహించారు. తాజాగా మంత్రి బీసీల విషయమై స్పందిస్తూ.. బీసీల గురించి చర్చను లేవనెత్తారు. అంతే కాకుండా ఆయన బీజేపీ ఓ ఫ్యూడల్ పార్టీ అన్నారు. బీజేపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరగలేదు. బీజేపీ అధ్యక్ష పదవి కోసం ఒక బీసీ నాయకుడు నామినేషన్ వెయ్యనివ్వకుండా అడ్డుకొని నిరంకుశత్వంగా వ్యవహరించారని అన్నారు. బీజేపీలో బీసీలకు అన్యాయం జరుగుతుందని మీ పార్టీ నాయకులే వాపోతున్నారు.. దీనికి బీజేపీ అధిష్టానం ఏం సమాధానం చెప్తుందని ప్రశ్నించారు. ఇకపోతే, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీసీల ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ.. ముఖ్యమంత్రి రెడ్డి ఉంటే, టీపీసీసీ అధ్యక్షుడిని బీసీని చేసుకున్నామన్నారు. మేము ఒకవైపు కులగణన చేసుకొని బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ శాసన సభలో చట్టం చేసుకొని సామాజిక న్యాయం కోసం ముందుకుపోతుంటే.. బీజేపీ మరోసారి బీసీల గొంతు కోసిందని ఎద్దేవా చేశారు. దేశ వ్యాప్తంగా రాహుల్ గాంధీ బీసీల కోసం నినాదాన్ని ఎత్తుకున్నారన్నారు. తెలంగాణలో దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు న్యాయం జరిగేది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అంటూ తెలియచేశారు. గతంలో బీజేపీ అధ్యక్షుడు బీసీ నేత బండి సంజయ్ ఉంటే ఎన్నికల సమయంలో ఆయనను తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడిని చేసారని గుర్తు చేశారు.

## పాశమైలారం ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి తరువాయి)

పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు. ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

## షరతులకు రెండు దేశాలూ ఓకే..

(మొదటి తరువాయి)

తెలిసిందే. ఈ అదనపు సుంకాలకు గడువు జులై 8 వరకూ నిర్ణయించారు. అంతలోపు ఆయా దేశాలు మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే, జులై 9 నుంచి అదనపు సుంకాలు వడ్డిస్తారు.దీంతో అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, అదనపు సుంకాల నుంచి మినహాయింపు ఇవ్వాలని భారత్ గత కొంతకాలంగా అగ్రరాజ్యాన్ని కోరుతోంది. అదే సమయంలో కొన్నింటిపై సుంకాల భారాన్ని తగ్గించాలని అమెరికా కూడా భారత్‌కు విజ్ఞప్తి చేస్తోంది. ఈ క్రమంలో ఇటీవలే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. రెండు దేశాలు పరస్పరం లాభదాయకమైన వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపారు. ఈ చర్చలు తాజాగా ఓ కొలిక్కి వచ్చినట్లు తెలిసింది. మరోవైపు ఇప్పటికే చైనాతో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవలే ప్రకటించారు. దీనిని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్, తాను ఆమోదించవలసి ఉందని ట్రూత్ సోషల్ పోస్ట్‌లో తెలిపారు. ఇరు దేశాల ప్రతినిధులు లండన్‌లో రెండు రోజులపాటు జరిపిన చర్చలు ముగిసిన అనంతరం ఆయన ఈ పోస్ట్ చేశారు. ఫుల్ మేగ్నెట్స్, అవసరమైన రేర్ ఎర్త్ మినరల్స్‌ను చైనా ఎగుమతి చేస్తుందని చెప్పారు. చైనా విద్యార్థులు అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదువుకోవచ్చునని, అది తనకు సంతోషకరమని తెలిపారు. కాగా, భారత ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 10 శాతం టారిఫ్ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే, అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ భారత్ సహా పలు దేశాలపై అదనపు సుంకాలను ప్రకటించారు. ఏప్రిల్ 2న మన దేశంపై ట్రంప్ 26 శాతం అదనపు సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అదనపు సుంకాలను జులై 9 వరకూ నిలిపివేస్తున్నట్లు ట్రంప్ యంత్రాంగం గతంలోనే ప్రకటించింది. ఈ అదనపు 26 శాతం సుంకం నుంచి పూర్తిగా మినహాయింపు ఇవ్వాలని భారత్ కోరుతోంది.

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

(మొదటి తరువాయి)

అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసేది' అంటూ్గర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్గ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## ఢిల్లీలో కృత్రిమ వర్షానికి ఏర్పాట్లు..

(మొదటి తరువాయి)



చూసుకుంటున్నట్లు సమాచారం. బీజేపీ నేతృత్వంలోని ఢిల్లీ ప్రభుత్వం పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) నుంచి అనుమతి పొందినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ కృత్రిమ వర్షంకు దాదాపు రూ.3.21 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా.కృత్రిమ వర్షం అంటే..? కృత్రిమ వర్షాన్ని క్లౌడ్ సీడింగ్ అని కూడా అంటారు. ఈ విధానంతో వెదర్‌లో మార్పును తీసుకువస్తారు. గాలిలో నీటి బిందువులు ఏర్పడేలా ఈ ప్రక్రియను కొనసాగిస్తారు. సిల్వర్ ఐయోడైడ్, పొటాషియం ఐయోడైడ్ లాంటి పదార్థాలను గాలిలోకి వదులుతారు. దీని కోసం విమానాన్ని కానీ హెలికాప్టర్‌ను కానీ వాడే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రక్రియ సక్సెస్ కావాలంటే, ఆ పరీక్ష సమయంలో వాతావరణంలో తేమ చాలా అవసరం అవుతుంది. గాలి కూడా అనుకూలంగా ఉంటేనే ఈ ప్రయోగం సక్సెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. కృత్రిమ వర్షం వల్ల గాలిలో ఉన్న దుమ్ము, ధూళి సెటిల్ అవుతుంది. నీటితో ఆ డస్ట్ కొట్టుకుపోయి.. పర్యావరణం క్లీన్ అవుతుంది.

# సంపాదకీయం

## స్వామినాథన్ సిఫార్సులపై నిర్లక్ష్యం!

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగా లంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో

వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మక మైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్యయసాయానికి ప్రధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి

# పథకం ప్రకారమే అత్యాచారం

**-కొల్‌కతా అత్యాచార ఘటనపై పోలీసుల వెల్లడి**
**-మొదటి రోజు నుంచే బాధితురాలిపై వేధింపులు**
**-నిందితులకు లైంగిక వేధింపుల చరిత్ర ఉంది**

కొల్‌కతా ప్రజా స్వేచ్ఛ

ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే కొల్‌కతాలోని న్యాయ కళాశాల విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిపారని పోలీసులు తెలిపారు. ఈ కేసులో అరెస్టు చేసిన నలుగురు నిందితులలో ముగ్గరికి లైంగిక వేధింపుల చరిత్ర ఉన్నదని చెప్పారు. కళాశాలలో విద్యార్థిని ప్రవేశించిన మొదటి రోజు నుండే ఆమెను నిందితులు టార్గెట్ చేసుకున్నారని వివరించారు. ‘ఈ వ్యవహారం మొత్తం పథకం ప్రకారమే జరిగింది. బాధితురాలిపై లైంగిక వేధింపులు జరిపేందుకు ముగ్గురు నిందితులు అనేక రోజుల పాటు పథకం పన్నారు. బాధితురాలు కళాశాలలో ప్రవేశం పొందిన మొదటి రోజు నుంచే ప్రధాన నిందితుడు ఆమెను లక్ష్యంగా చేసుకున్నాడు’ అని పోలీస్ అధికారిని ఉటంకిస్తూ పిటిఐ వార్తా సంస్థ సోమవారం తెలిపింది.




తొమ్మిది మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఈ కేసును విచారిస్తోంది. నిందితులైన మనోజిత్ మిశ్రా, ప్రతిమ్ ముఖర్జీ, జాయిద్ అహ్మద్‌లు గతంలో కూడా అదే కళాశాలకు చెందిన విద్యార్థినులను లైంగికంగా వేధించారని సిట్ తేల్చింది. ఈ కేసులో నాలుగో నిందితుడు కళాశాల సెక్యూరిటీ గార్డు. విద్యార్థినులపై లైంగిక వేధింపులు జరిపినప్పుడు ముగ్గురు నిందితులు ఆ దృశ్యాలను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించే వారని, ఆ తర్వాత వాటిని చూపించి బాధితులను బ్లాక్‌మెయిల్ చేసేవారని పోలీసు అధికారి చెప్పారు. నిందితుల మొబైల్ ఫోన్ల కోసం కోల్‌కతా పోలీసులు గాలింపు జరుపుతున్నారు. ముఖర్జీ, అహ్మాద్ ఇళ్లలో ఆదివారం సోదాలు జరిపారు. గత నెల 25న జరిగిన ఘటనకు సంబంధించిన వీడియో క్లిప్‌ను కూడా నిందితులు ఇతర గ్రూపులకు షేర్ చేసి ఉండవచ్చునని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. సిట్ అధికారులు 25 మందికి పైగా వ్యక్తులతో కూడిన జాబితాను రూపొందించారు. వీరిలో ఘటన జరిగిన రోజు సాయంత్రం దక్షిణ కలకత్తా న్యాయ కళాశాల వద్ద పలువురు విద్యార్థులు కూడా ఉన్నారు. విచారణలో భాగంగా వీరిందరినీ ప్రశ్నిస్తామని, ఆ రోజు సాయంత్రం వారు ఏం చూసిందీ తెలుసుకుంటామని పోలీస్ అధికారి చెప్పారు.పథకం ప్రకారమే అత్యాచారం

# వైద్యో నారాయణో హరిః

## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ

వైద్యో నారాయణో హరిః అన్నది ఆర్యోక్తి. వైద్యుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానం. ఎందుకంటే ప్రాణాపాయం నుంచి మనలను గట్టెక్కించేది అతడే గనుక. మనం భూమి మీద రావడానికి ముందే డాక్టర్ సహాయం అవసరమవుతుంది. మనం పుట్టి, పెరిగి పెద్దయ్యాక కూడా వైద్యుని సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అందుకే వైద్యోనారాయణ హరి అని అంటుంటారు పెద్దలు.. మనకు ఏ చిన్న రోగమొచ్చినా దాన్ని చిటికెలో నయం చేసే ఆపద్బాంధవుడు వైద్యుడే. మనలో ఎవరికైనా ప్రాణాపాయం కలిగినప్పుడు మన ప్రాణాల్ని కాపాడేందుకు శాయశక్తులా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు మనలోని మానసిక స్థితిని బట్టి, మన ప్రవర్తనకు తగ్గట్టు వ్యవహరిస్తారు. మనకు ఎలాంటి బాధ కలగకుండా మనకు చికిత్స చేసేందుకు ప్రయత్నం చేస్తారు. మనం వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ మనం వ్యాధి నుండి బయటపడలేని స్థితిలో

ఉంటే, మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు వారి వంతు ప్రయత్నం చేస్తారు. ఇంతటి గొప్ప యోధులని గుర్తు చేసుకునేందుకే డాక్టర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ వైద్య దినోత్సవాన్ని డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి రోజునే జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌ను స్మరించు కునేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1991





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

సంవత్సరంలో కేంద్రం నిర్ణయించింది. ఆయన ఒక గొప్ప వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. శాసన ఉల్లంఘన ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్, పశ్చిమ బెంగాల్‌కు రెండో ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వైద్య రంగంలో ఎన్ని మార్పులకు శ్రీకారం చుట్టారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చారు. జులై ఒకటో తేదీన ఆయన జన్మించారు.. అయితే అదే రోజున ఆయన మరణించడం విశేషం. అందుకే మనదేశంలో ఆయన జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన వైద్య రంగంలోనే కాదు, రాజకీయాల్లో చాలా కీలక పాత్ర పోషించారు. 1947 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా కూడా పని చేశారు. 1948 సంవత్సరంలో జనవరి 23వ తేదీన పశ్చిమ బెంగాల్

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. సామాన్య ప్రజలకు సైతం వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. కలకత్తాలో అనేక మెడికల్ కళాశాల లను ఏర్పాటు చేశారు. అంతేకాదు తను కలకత్తా కార్పొరేషన్ మేయర్ గా ఉన్న సమయంలో ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలు, మంచి రోడ్లు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూశారు. బెంగాల్ సిఎం అయ్యాక లా అండ్ ఆర్డర్ పై కూడా పూర్తిగా పట్టు సాధించారు. 1961లో తన ఇంటిని కూడా పేద ప్రజల కోసం విరాళంగా ఇచ్చేశారు. అదే ఏడాది అంటే 1961 ఫిబ్రవరి 4వ తేదీన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రకటించింది.

# పాన్‌కు ఆధార్ తప్పనిసరి..



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## జూలై 1 నుంచే అమల్లోకి

న్యూఢిల్లీ - ప్రజా స్వేచ్ఛ కొత్తగా పాన్ కార్డు కోసం దరఖాస్తు చేసేవారు తప్పనిసరిగా తమ ఆధార్‌ను వెరిఫికేషన్ చేయించుకోవాలని కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి (సీబీడీటీ) ప్రకటించింది. ఈ నిబంధన జూలై 1 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. ఇప్పటికే పాన్ కార్డు ఉన్నవారు డిసెంబరు 31లోగా ఆధార్ నంబర్‌తో అనుసంధానం చేయించుకోవాలి.ఈ నిబంధనలను పాటించకపోతే, ప్రస్తుత పాన్ కార్డు డీయాక్టివేట్ కావచ్చు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం, డ్రైవింగ్ లైసెన్స్, జనన ధ్రువీకరణ పత్రం వంటి ప్రభుత్వం జారీ చేసిన ధ్రువపత్రాలను రుజువుగా చూపి పాన్ కార్డును పొందే అవకాశం ఉండేది.



# రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం



**-రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం**
**-మార్కెట్ లో దళారి వ్యవస్థ కు అవకాశం ఇవ్వం**
**త్వరలో కోహెడ లో ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయ మార్కెట్ కి ముఖ్యమంత్రి చే శంకుస్థాపన.**
**-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి.**

ప్రజా స్వేచ్ఛ...
సోమవారం రోజున బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న గౌరవ ఏమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు.అంతకుముందు గౌరవ ఏమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన పాలకవర్గం%"%మార్కెట్ కార్యాలయం ముందు మొక్కను నాటిన ఎమ్మెల్యే రంగారెడ్డి గారు..
-మార్కెట్ కి సంబంధించిన కార్యక్రమాలను త్వరలో చేపట్టబోయే కోహెడ మార్కెట్ కి సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు.

అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో గౌరవ ఏమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారు మాట్లాడుతూ
-రైతు సంక్షేమమే మా ఉద్దేశ్యమని మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేలా పాలకవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు.
-అధిక కమిషన్లు వసూలు చేసే మార్కెట్ వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని..వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
-గత ప్రభుత్వం బాటసింగారం లాజిస్టిక్ పార్క్ లో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తే కొంతమంది భూములు మరియు షెడ్స్ అదిక రేట్లకు మార్కెట్ కి ఇచ్చారని వాటిని తగ్గించాలని లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు..
-ఎన్టీఆర్ మార్కెట్ ముందు కొంత మంది దళారులు వ్యాపారం చేస్తూ మార్కెట్ ఆదాయంకు గండి కొడుతున్నారని..రైతులకు మార్కెట్ లో అవకాశం ఇస్తామని..దళారులకు చోటు లేదని పోలీస్ చెక్ పోస్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
-కోహెడ లో ఏర్పాటు చేయబోయే అధునాతన మార్కెట్ కి త్వరలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేస్తామని దేశంలోనే మంచి సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేస్తామన్నారు..అవసరం అయితే పక్కన ఉన్న ప్రభుత్వ భూములను మార్కెట్ కి అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి.మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ శ్రీ లక్ష్మణుడు రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీ రవికుమార్ జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీ మహమ్మద్ రియాజ DE రవీందర్ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీ ఎల్, శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్మన్ CH,భాస్కర చారి ఎడైరెక్టర్లుజైపాల్ రెడ్డి. బండి మధుసూదన్ రావు అంజయ్య లక్ష్మి మచ్చేందర్ రెడ్డి రఘుపతి రెడ్డి గణేష్ నాయక్ గోవర్ధన్ రెడ్డి నవరాజ్ నర్సింహా.. వెంకట్ గుప్తా ఇబ్రహీం తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

## "ప్రాంతీయ క్రీడా పాఠశాలలో కొత్తగా బాక్సింగ్ శిక్షణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి"






(కరీంనగర్ జిల్లా ప్రజా స్వేచ్ఛ..
కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో కొత్తగా బాక్సింగ్ శిక్షణను సోమవారం నుండి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరైన క్రీడాకారులకు హెడ్ గేర్,గ్లౌసెస్ అందజేశారు.కలెక్టర్ గారు మాట్లాడుతూ కరీంనగర్ క్రీడా పాఠశాల విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించి మిగతా విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు.క్రీడల్లో సత్తా చట్టాలని,విద్యార్థులకు క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని విద్యార్థులకు తెలియజేశారు.ఇదివరకు ఉన్న క్రీడలతో పాటు కొత్తగా బాక్సింగ్ శిక్షణ ప్రారంభించామని,పదిమంది విద్యార్థిని విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని అన్నారు.ఇందుకోసం మరిన్ని సదుపాయాలు,సౌకర్యాలు సమకూరుస్తామని తెలిపారు.ప్రతి విద్యార్థులు అందరు ఈ సౌకర్యాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,డి వై ఎస్ ఓ శ్రీనివాస్ గౌడ్,గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మడిపల్లి ఖాళీచరణ్, ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్, అధ్యక్షులు సత్యనారాయణ,జిల్లా కరీంనగర్ బాక్సింగ్ బాధ్యులు జి.మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన...

**-లింగంగౌడ్**

మిర్యాలగూడ, ప్రజా స్వేచ్ఛ..



బిజెపి అంటేనే బ్రాహ్మణ పార్టీగా ఈరోజు నిరూపించుకుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర శాతం లేని వారికి బిజెపి అధ్యక్ష పదవి ఏ విధంగా కట్టబెడతారని, 60 శాతం ఉన్నటువంటి బీసీలను మోసం చేయడమే బిజెపి పని అని అన్నారు. బీసీ ఉద్యమం ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న సమయంలో బిజెపి పార్టీ ఒక అగ్రకుల సామాజిక వర్గానికి రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టడం నిజంగా ఇది బీసీల వ్యతిరేక చర్య అని అన్నారు. గతంలో అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీల ఓట్ల కోసం బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత కనీసం బిజెపి ఫ్లోర్ లీడర్ నేతగా కూడా బీసీకి అవకాశం ఇవ్వలేదని బిజెపిని బీసీలు ఇక అసలు ఎవరు నమ్మరని బిజెపి పార్టీ బీసీలను ఊడిగం చేస్తానికి ఉపయోగించుకుంటుందని రాజకీయంగా బీసీలను ఆ పార్టీ ఎప్పుడు అనగా దక్కుతూనే ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

**-ఏ ఐ టి యు సి నాయకుల డిమాండ్.**

ఏలూరు ,ప్రజా స్వేచ్ఛ..
రాష్ట్రంలో నగరపాలక సంస్థ లలో, పురపాలక సంఘాలలో, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందికి స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు ఇవ్వాలని ఏ ఐ టి యు సి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం స్థానిక ఆర్ ఆర్ పేట ఎస్ ఆర్ టు వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించిన గేటు మీటింగ్లో వారు మాట్లాడుతూ సంవత్సరాలు తరబడి అతి తక్కువ వేతనాలతో మున్సిపల్ ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో టిడిపి నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ఎన్నికల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బందిని తమ కూటమి అధికారంలోకి రాగానే పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు ఉద్యోగ కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను మార్పు చేసి నాలుగు కార్మిక కోడ్లుగా తీసుకొచ్చిందని వారు పేర్కొన్నారు. కార్మిక చట్టాల మార్పు కారణంగా కార్మిక, ఉద్యోగులు అనేక హక్కులను కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల మార్పును కేంద్ర ప్రభుత్వం విడ నాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను కాపాడాలని కోరుతూ జరుగుతున్న జూలై 9 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఉద్యోగులు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని డాంగే, వెంకటేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి నాగేశ్వరరావు, కోశాధికారి బి నారాయణరావు, యూనియన్ నాయకులు నారా శ్రీను, కందుల శ్రీనివాస్, అప్పారావు తదితరులు నాయకత్వం వహించారు.




# రైతులకు కంది విత్తనాలు పంపిణి


**-పంటలకు కనీస మద్దతు ధర తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే**
**-తెలంగాణ చరిత్రలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా జమ చేసిన ఘనత మన ప్రజా ప్రభుత్వానిది**
**-వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

సూర్యాపేట ప్రజా స్వేచ్ఛ..
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భవితవ్యాన్ని మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం మార్కెట్ యార్డులో జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి జాతీయ ఆహార భద్రత మిషన్ వారి 2025- 2026 చిరు సంచుల విత్తనాల పంపిణీ కార్యక్రమం కంది విత్తనాల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కొప్పుల వేణా రెడ్డి మాట్లాడుతూ గ్రామ గ్రామానికి వ్యవసాయ విశ్వవిద్యాలయ నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల దిగుబడులను పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. విత్తనాల పంపిణీతో రైతులు ఖర్చును తగ్గించుకొని, ఉత్తమ దిగుబడి సాధించగలుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. విత్తనాల ఎంపికను వ్యవసాయ విశ్వవిద్యాలయ నిపుణుల సూచనలతో ప్రభుత్వం చేసినట్లు తెలిపారు. ఈ కిట్లలో ప్రధానంగా వరి, కంది, పెసర, మినుము, జొన్న వంటి పంటల విత్తనాలు ఉన్నాయి. వర్షాధారిత, పొడి భూములకు అనుకూలంగా ఉండే నాణ్యమైన విత్తనాలను అందించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా సమాచారం కూడా అందజేస్తామని ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం రైతులకు భరోసానిచ్చే, వ్యవసాయాభివృద్ధికి దోహదపడే చక్కటి ప్రయత్నంగా మారనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారులు, మండల అగ్రికల్చర్ అధికారులు, వ్యవసాయ మార్కెట్ అధికారులు, రైతులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మార్కెట్ డైరెక్టర్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

# ధర్మో రక్షతి రక్షితః

**యువశక్తి దేశ భవిష్యత్తుకు పునాది అని విశ్వసించే భారతీయ యువ సేవా సంఘ్ (BYSS), న్యూ ఢిల్లీ తరపున, తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఒక మహత్తర నియామకాన్ని సగర్వంగా ప్రకటిస్తున్నాము.**

ప్రజా స్వేచ్ఛ..



మా సంస్థ, భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు MSME మంత్రిత్వ శాఖలతో అనుబంధంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము మా జాతీయ అధ్యక్షులు, గౌరవనీయులు ఎస్. భరణి బాలకృష్ణన్ ఆదేశానుసారం, మద్దిశెట్టి సామేలు ని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించినట్లు తెలియజేయుటకు ఎంతో ఆనందిస్తున్నాము.సమాజ సేవ, యువజనుల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతీయ యువ సేవా సంఘ్ కుటుంబంలోకి మద్దిశెట్టి సామేలు సాదర స్వాగతం. వారి అపారమైన అనుభవం, నిబద్ధత సంస్థ లక్ష్యాలను చేరుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని మేము దృఢంగా విశ్వసిస్తున్నాము. యువజన కార్యక్రమాలను నిర్వహించడం, సామాజిక సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం మరియు స్థానిక కార్యక్రమాలలో BYSS కి ప్రాతినిధ్యం వహించడం. మద్దిశెట్టి సామేలు జాతీయ ప్రధాన కార్యదర్శి (ఆధ్వర్యంలో) డా. అడ్వ. సౌరవ్ దాస్ రిపోర్ట్ చేస్తారు.ఈ నియామకం ద్వారా తెలంగాణలో యువజనుల సాధికారత మరియు దేశ నిర్మాణంలో వారి భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని BYSS ఆశిస్తోంది. "దేశం కోసం యువత – యువత ద్వారా దేశం" అనే నినాదంతో మేము ముందుకు సాగుతున్నాము.సత్యమేవ జయతే ఈ మహత్తర ప్రయాణంలో మద్దిశెట్టి సామేలు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము డా. అడ్వ. సౌరవ్ దాస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భారతీయ యువ సేవా సంఘ్
న్యూ ఢిల్లీ.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలి...

**-బోయినపల్లి యుగంధర్ రావు**
**బిఆర్ఎస్ మాజీ ఏఎంసీ డైరెక్టర్..**



పర్వతగిరి, ప్రజా స్వేచ్ఛ..
పర్వతగిరి మండలంలోని గోపనపల్లి ఎంపీటీసీ పరిధిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు అనంతారం గ్రామ పార్టీ అధ్యక్షుడు పేర్వరం రతన్ బాబు, మాజీ సర్పంచ్ తౌటి దేవేందర్ అధ్యక్షతన సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పార్టీ మాజీ ఏఎంసి డైరెక్టర్ బోయినపల్లి యుగంధర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ ముఖ్యమంత్రి ఆశీస్సులతో అనంతారం గ్రామం అభివృద్ధి పథంలో నడిచింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు చేసింది ఏమీ లేదు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలలో కోతలు ఎగవేతలు తప్ప చేసింది ఇచ్చింది శూన్యం అన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తగిన బుద్ధి చేపట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రైతుబంధు రెండు పంటలకు ఎగా నామం పెట్టారని రైతు రుణమాఫీ కూడా రెండు లక్షల పైన ఉన్న రైతులకు మాఫీ కూడా జరగలేదని రెండు లక్షల లోపు ఉన్న రైతులకు కూడా కుంటి సాకుతో మాఫీ చేయలేక పోయినారని తెలిపారు. మహిళలకు తులం బంగారం 4,000 పింఛన్లు ఇస్తానని మోసం చేశారని భూమిలేని పేదలకు 12,000 ఇస్తామని ప్రజలను మభ్య రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు. అనంతారం గ్రామంలో 100% సిసి రోడ్లు కేసిఆర్ లోవేశామని,గ్రామపంచాయతీ బిల్డింగు,స్కూల్ బిల్డింగు, వైకుంఠధామం, 10 మందికి దళిత బంధు దళితులకు 80%, బీసీ బందు 20%, అనంతారం నుండి లోహిత వరకు రోడ్డు కోటి 70 లక్షలతో, అనంతారం నుండి నల్లబెల్లిరోడ్డు వరకు 70 లక్షలు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మంజూరు చేపించిన నిధులతో ప్రస్తుత ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారన్నారు. సోలార్ లైట్లు 35,కళ్యాణి లక్ష్మి, కెసిఆర్ కిట్లు అన్ని మన తెలంగాణ ప్రభుత్వం మంజూరు అయ్యి ప్రజలకు అందినాయని తెలిపారు.కెసిఆర్ అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకములు రానున్న పంచాయితీ సర్పంచ్,ఎంపీటీసీ ఎన్నికలలో ప్రజల వద్దకు తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పేర్వరం రవిందర్, తిరుమల్ రావు, మేకిరి మల్లికార్జున్, కౌడగాని తిరుపతిరావు, మేకిరి రాజు,పెర్వరం చందర్ రావు, అబ్బారాబోయిన రాజు,కిషన్,రమణాచారి,బి.కుమారస్వామి,సాంబయ్య, బాలరాజు, సాంబయ్ కార్తీక్,రమేష్,శంకర్ పి.రాజుజి. ంహరి ధర్మతేజ రాజు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి





**-కలెక్టర్ విజయేంద్ర బోయి**

మహబూబ్ ప్రజా స్వేచ్ఛ..
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి . 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.మండల ప్రత్యేక అధికారులు గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీ చేయాలి ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలి.మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో ప్రతి వారం గురుకుల పాఠశాలలు,ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కె.జి.బి. వి.లు, ఆంగన్ వాడి లు తనిఖీ చేయాలని ఆదేశించారు .ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు ఎం.పి.డి. ఓ లు,తహశీల్దార్ లు, మండల అధికారులతో పర్యవేక్షణ చేయాలని సూచించారు సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో మాట్లాడుతూ పథకాలు అమలు, అంగఫ్ వాడి లలో సౌకర్యాలు, గురుకుల పాఠశాలలు,హాస్టళ్లు,ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు,పరిశుభ్రత,తదితర కార్యక్రమాలు పర్యవేక్షించి రిపోర్ట్ చేయాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 కార్యక్రమం కింద గ్రామాలకు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేలా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా తెలిపేలా అవగాహన కలిగించాలని అన్నారు.సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా ఇప్పించాలని సూచించారు కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,డి.అర్.డి. ఓ నర్సింహులు,జడ్.పి. సి.ఈ. ఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పాశమైలారం పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం

**-సిగాచి కెమికల్స్ యాజమాన్యం నిర్లక్ష్యం**
**-ప్రతి పరిశ్రమను నిరంతరం తనిఖీ చేయాలి**
**-తూతు మంత్రంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ తనిఖీలు**
**-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**









పటాన్చెరు.,ప్రజా స్వేచ్ఛ..
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ పాశమైలారం పారిశ్రామిక వాడలో గల సిగాచి పరిశ్రమలో సోమవారం ఉదయం రియాక్టర్ పేలుడు జరిగిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే జిఎంఆర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా డిఐజి ఇక్బాల్, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకాజ్ తో మాట్లాడి ఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పరిశ్రమ నడిపిస్తున్న సిగాచి యాజమాన్యం ఎప్పుడు కూడా కార్మికుల భద్రత కోసం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఇదే పరిశ్రమలో భారీ పేలుడు సంభవించి పెద్ద సంఖ్యలో మృతి చెందారని తెలిపారు.ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన పరిశ్రమల తనిఖీల విభాగం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల భద్రతను గాలికి వదిలేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ప్రమాద సంఘటన జరిగినప్పటికిని యాజమాన్యం గుణపాఠం నేర్చుకోకుండా తిరిగి భద్రతా ప్రమాణాలు పాటించకుండా పరిశ్రమలు నడిపిస్తూ కార్మికుల పాలిట యమపాశంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరిపించి.ఘటనకు కారకులైన యాజమాన్యం, నిర్లక్ష్యం వహించిన పరిశ్రమ విభాగం అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉద్యోగ విరమణ సందర్భంగా నిరంజన్ కు ఘనంగా సన్మానం



నాగార్జునసాగర్ ,ప్రజా స్వేచ్ఛ..
నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో వార్డ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ సోమవారంతో ఉద్యోగ విరమణ పొందిన మహమ్మద్ నిరంజన్ ను రెవెన్యూ, మున్సిపల్ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఉద్యోగ విరమణ సందర్భముగా నందికొండ మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దవూర తాసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ నిరంజన్ తన సర్వీసులో ఎక్కువ కాలం రెవెన్యూ శాఖకు సేవలందించారని, నందికొండ మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్గా విధులు నిర్వహిస్తూ తాను పనిచేసిన రెవెన్యూ, మున్సిపల్ శాఖలో విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. అనంతరం నందికొండ మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్లు,సిబ్బంది ఆధ్వర్యంలో మహమ్మద్ నిరంజన్ ఫాతిమా బేగం దంపతులను మెమెంటేలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పెద్దవూర తాసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు దండ శ్రీనివాస్ రెడ్డి, హబీబ్ లు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ వార్డు ఆఫీసర్లు విజయకుమార్, అర్చన, డి.శ్రీనివాస్, జెన్నమల్లు, కే బాలాజీ,రమేష్, మహమ్మద్ సయ్యద్, కె సంధ్య,కళ్యాణి,సైదారావు, మల్లేష్, పెంచలయ్య, నిరంజన్ కుటుంబ సభ్యులు,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ.

**కార్యక్రమంలో పాల్గొన్న మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య చిన్నయ్య నాయక్.**




రఘునాధపాలెం.ప్రజా స్వేచ్ఛ..
కొర్ల బోడు తండా గ్రామపంచాయతీలోని ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని రఘునాధపాలెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య చిన్నయ్య నాయక్, స్పెషల్ ఆఫీసర్ కల్పన, గ్రామపంచాయతీ కార్యదర్శి రూప దేవి నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నయ్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సిఫార్సు మేరకు కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో 11 మందికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగింది. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డికి ఖమ్మం శాసనసభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్య వెంగల్ ధరావత్ కృష్ణ, భూక్య భాస్కర్ గ్రామ నాయకులు బానోతు భీమ్లా భూక్య చందల్ భూక్య నరేష్ భూక్యవీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయమైన డివైడర్ కు గుర్తింపు బోర్డు ఏర్పాటు

కల్లూరు,ప్రజా స్వేచ్ఛ..




ఖమ్మం జిల్లా, కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్ లకు ఎటువంటి బోర్డు లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయాలలో భారీ వాహనాలు డైరెక్ట్ గా డివైడర్ పైకి ఎక్కి ప్రమాదాలకు గురి అయి ధ్వంసమైన వాహనాలు ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడుతున్న నేపథ్యంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాలతో కల్లూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు సోమవారం ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్న డివైడర్ గుర్తించి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సెంట్రల్ పోలీసు ట్రాఫిక్ బోర్డుల కు మరమ్మత్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని గుర్తించిన వాహనదారులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బిజినెస్

# పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. తగ్గుతున్న బంగారం ధరలు.. లేటెస్ట్ రేట్లు ఇవే..

## అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. మెటల్, ఆటో, రియాల్టీ, ఎఫ్ఎంసీజీ షేర్లలో బలమైన అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. అయితే, పీఎస్‌యూ బ్యాంక్, ఐటీ, మీడియా రంగ్గాలో కొనుగోళ్లతో నిఫ్టీ 25,500 ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,027.33 పాయింట్ల వద్ద స్వల్ప నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 84,099.53 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 83,482.13 పాయింట్లకు పడిపోయింది. చివరకు 452.44 పాయింట్లు తగ్గి 83,606.46 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.75 పాయింట్లు తగ్గి 25,517.05 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.8శాతం పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ కూడా రికార్డు స్థాయిలో 57,614.50 పాయింట్లకు పెరిగింది. ఆ తర్వాత 0.2శాతం తగ్గి 57,312.75 వద్ద ముగిసింది. నిఫ్టీలో టాటా కన్స్యూమర్, యాక్సిస్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హీరో మోటోకార్ప్, మారుతి సుజుకి ప్రధానంగా నష్టాలను చవిచూశాయి. ట్రెంట్, ఎస్‌బీఐ, ఇండస్‌ఇండ్ బ్యాంక్, భారత్ ఎలక్ట్రానిక్స్, జియో ఫైనాన్షియల్ లాభపడ్డాయి. పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ 2.6 శాతం పెరిగింది. ఫార్మా ఇండెక్స్ 0.5 శాతం పెరిగింది. రియాల్టీ, ఎఫ్ఎంసీజీ, ఆటో, మెటల్ నష్టాల్లో ముగిశాయి. తెలంగాణలో రియాక్టర్ పేలుడు కారణంగా సిగాచి ఇండస్ట్రీస్ షేర్లు 11శాతం పతనమయ్యాయి. ఐడీబీఐ బ్యాంక్ షేర్లు ఒకశాతం పెరిగాయి. ఎండీ-సీఈ వో రాజీనామాతో కర్నాటక బ్యాంక్ షేర్లు 5శాతం పడిపోయాయి. దీపక్ ఫెర్టిలైజర్స్, సిటీ యూనియన్ బ్యాంక్, ఈఐడీ ప్యారీ, లారస్ ల్యాబ్స్, ఆదిత్య బిర్లా క్యాపిటల్, లాయిడ్స్ మెటల్స్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఎస్ఆర్ఎఫ్, పూనవాలా ఫిన్‌కార్ప్, అబాట్ ఇండియా, రామ్‌కో సిమెంట్స్, ఎల్‌టీ ఫైనాన్స్, రెడింగ్టన్, జిల్లెట్ ఇండియా, హ్యుందాయ్ మోటార్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, మాక్స్ ఫైనాన్షియల్, సోలార్ ఇండస్ట్రీస్ వంటి 150 కంటే ఎక్కువ స్టాక్‌లు బీఎస్ఈలో 52 వారాల గరిష్ట స్థాయిని తాకాయి.

పసిడి ప్రియులకు గుడ్ న్యూస్.. కొన్ని రోజుల క్రితంతో పోలిస్తే బంగారం ధరలు కాస్త ఊరటనిస్తున్నాయి.. ఇటీవల లక్ష మార్క్ దాటి పరుగులు పెట్టిన పసిడి ధర వెనక్కి తగ్గుతూ వస్తోంది.. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణగడం.. డిమాండ్ తగ్గడంతో అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు క్రమంగా దిగివస్తున్నాయి. కొన్ని రోజులక్రితం లక్షా రెండు వేలకు పైగా పెరిగిన తులం బంగారం ధర.. ఇప్పుడు 97 వేలకు తగ్గింది.. అంటే దాదాపు రూ.5వేల వరకు ధర తగ్గింది. అయితే.. భవిష్యత్తులో ధరలు మరింత తగ్గే అవకాశం ఉందంటున్నారు బులియన్ మార్కెట్ నిపుణులు.. అయితే.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి.. జూన్ 30 2025 సోమవారం ఉదయం పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం



పది గ్రాముల ధర 97,260 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,150 గా ఉంది. 10 గ్రాముల బంగారం పై రూ.160 మేర ధర తగ్గింది. వెండి కిలో ధర రూ. 100 తగ్గి.. రూ.1,07,700లుగా ఉంది.

**ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,260 ఉంటే.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.89,150 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,17,700లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,17,700 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,410, 22 క్యారెట్ల ధర రూ.89,300 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,07,700 లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,260, 22 క్యారెట్ల ధర రూ.89,150 ఉంది. వెండి ధర కిలో రూ.1,07,700 గా ఉంది.

## సామ్‌సంగ్ గెలాక్సీ ఫోల్డబుల్స్ ముందస్తు నమోదు

తమ భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను జూలై 9న న్యూయార్క్‌లో సామ్‌సంగ్ విడుదల చేయనుంది. భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త ఏఐ- శక్తితో వస్తాయి. వీటికి అద్భుతమైన హార్డ్‌వేర్ మద్దతు అందిస్తుంది. అధికారికంగా ఈ ఫోల్డబల్స్ ను విడుదల చేయటానికి ముందుగానే , భారతదేశంలోని కస్టమర్‌లు రూ. 2000 టోకెన్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా తదుపరి తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చు. సామ్‌సంగ్ భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకున్న కస్టమర్‌లు ఈ ఉపకరణాలను కొనుగోలు చేయడంపై రూ. 5999 వరకు విలువైన ప్రయోజనాలను పొందేందుకు అర్హులు. వారు




ముందస్తు డెలివరీని కూడా పొందటానికి అర్హులవుతారు. కస్టమర్‌లు Samsung.com, సామ్‌సంగ్ ఎక్స్ క్లూజివ్ స్టోర్స్ ,Amazon.in, Flipkart.com , భారతదేశం అంతటా ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్‌లను సందర్శించడం ద్వారా సామ్‌సంగ్ భావితరపు ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా రిజర్వ్ చేసుకోవచ్చు. మెరుగైన పనితీరు, స్పష్టత అందించే కెమెరాలు మరియు కనెక్ట్ అయి ఉండటానికి స్మార్ట్ మార్గాలు వంటి ప్రజలకు నిజంగా అవసరమైన వాటి అంశాల చుట్టూ సామ్‌సంగ్ కొత్త ఉపకరణాలను రూపొందించింది. ప్రజలు వాటితో ఎలా సంభాషిస్తారనే దాని గురించి, గెలాక్సీ ఏఐ పరికరాలు చేయగలిగే దానికంటే మించి ఉంటాయి.

## దుబాయ్ వేదికగా 'వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్'.. ఫిబ్రవరిలో తొలి సీజన్..!

ఐపీఎల్ రాకతో పొట్టి క్రికెట్ దశ మారినట్టే అన్ని ఆటల రూపరేఖలు కూడా మరిపోతున్నాయి. ఇంతకుముందు మట్టికోర్టు ఆటగా పేరొందిన కబడ్డీకి ప్రో -కబడ్డీ లీగ్ తో ప్రపంచవ్యాప్తంగా ఎనలేని గుర్తింపు సాధ్యమైంది. పీకేఎల్ తరహాలోనే మరో లీగ్ ఫ్యాన్స్‌ను అలరించనుంది. అయితే.. భారత గడ్డపై కాకుండా విదేశీ నేలపై ఈ లీగ్ జరుగనుంది. వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ తొలి సీజన్ దుబాయ్ వేదికగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. మొత్తం 30 జట్లు పాల్గొనే ఈ టోర్నీ వచ్చే ఏడాది ఫిబ్రవరి - మార్చి మధ్యలో జరుగనుందని సమాచారం.పీకేఎల్ విజయవంతం కావడంతో వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్ కూడా హిట్ అవుతుందని నిర్వాహకులు భావిస్తున్నారు. ఇందుకు అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య కూడా పచ్చజెండా ఊపింది. దాంతో, ఎనిమిది ఫ్రాంచైజీ జట్లతో ఈ లీగ్‌ను జరపాలనే ఆలోచనతో ఉన్నారు ఆర్గనైజర్స్. 'కబడ్డీకి ప్రేక్షకాదరణ చాలా ఎక్కువ. అందుకే ఈ ఆటను భారత్‌లోనే కాకుండా విశ్వమంతా వ్యాప్తి చేయాలనుకుంటున్నాం. అందుకే.. వరల్డ్ సూపర్ కబడ్డీ లీగ్‌ను




నిర్వహించాలనుకుంటున్నాం.ఈ లీగ్‌లో వరల్డ్ స్టేజిపై కబడ్డీ అనే మా లక్ష్యం నెరవేరుతుంది. ఈ టోర్నీతో ప్రతిభావంతులను వెలుగులోకి తేవడంతో పాటు ఈ ఆటకు ఒలింపిక్ గుర్తింపు కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. ఎనిమిది జట్లతో జరుగబోయే తొలి ఎడిషన్ వేలంలో ఆటగాళ్లను కొనేందుకు రూ.48 కోట్ల పరిమితి విధించాలని అనుకుంటున్నాం' అని ఎస్‌జే అప్‌లిఫ్ట్ కబడ్డీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ సంభవ్ జైన్ వెల్లడించాడు.డబ్ల్యూఎస్కేఎల్ ప్రతిపాదనకు పలు దేశాలు మద్దతు తెలుపుతున్నాయి. కబడ్డీని ఎంతో ఇష్టపడే దక్షిణ కొరియా, ఇరాన్, థాయ్‌లాండ్, పాకిస్థాన్, మలేషియా, జపాన్, కెనడాలతో పాటు అమెరికా సైతం కొత్త లీగ్ తొలి సీజన్ కోసం ఎదురుచూస్తున్నాయి.

## ఎడ్జ్‌బాస్టన్ టెస్టుకు ఇంగ్లండ్ తుదిజట్టు.. ఆర్చర్‌కు నో ఛాన్స్..!

లీడ్స్‌లో విజయంతో జోరు మీదున్న ఇంగ్లండ్ రెండో టెస్టులోనూ చెలరేగాలనే కసితో ఉంది. ఎడ్జ్‌బాస్టన్‌లోనూ భారత జట్టుకు షాకిచ్చి సిరీస్‌లో ఆధిక్యాన్ని మరింత పెంచుకోవాలనుకుంటోంది. రెండో టెస్టుకు రెండు రోజులే ఉండడంతో ఈ దేశబోర్డు సోమవారం తుది జట్టును ప్రకటించింది. అయితే.. నాలుగేళ్ల తర్వాత పునరాగమనం చేయాలనుకున్న పేసర్ జోఫ్రా ఆర్చర్‌కు మాత్రం చోటు దక్కలేదు. ఈమధ్యే దేశవాళీలో నిప్పులు చెరిగిన ఈ స్పీడ్‌స్టర్‌ను పక్కన పెట్టేయడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. జట్టు కూర్పు బాగుందని.. మార్పులతో ఆటగాళ్ల ప్రదర్శనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో మార్పులకు ఈసీబీ



నో చెప్పిందని సమాచారం.లీడ్స్‌లో రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన ఇంగ్లండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో సూపర్ బోణీ కొట్టింది. 5 వికెట్ల తేడాతో శుభ్‌మన్ గిల్ సేనకు షాకిచ్చిన స్టోక్స్ బృందం అదే ఫలితాన్ని ఎడ్జ్‌బాస్టన్‌లోనూ రిపీట్ చేయాలనుకుంటోంది. అందుకే.. ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లను మరో మ్యాచ్‌కు కొనసాగించింది. దాంతో, కమ్ బ్యాక్ టెస్టు కోసం ఆర్చర్ నిరీక్షించక తప్పని పరిస్థితి ఎదురైంది. జూన్ 2న బుధవారం జరుగుబోయే రెండో టెస్టులో టీమిండియా గెలిస్తే సిరీస్ సమం అవుతుంది. ఈ నేపథ్యంలో ఇరుజట్ల మధ్య మరోసారి తగ్గపోరు ఖాయమంటున్నారు విశ్లేషకులు.


## స్పోర్ట్స్

## బుమ్రా అనుమానమే.. ఇద్దరు స్పిన్నర్లు పక్కా..!



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ కొత్త సీజన్‌ను ఓటమితో ఆరభించిన భారత జట్టు బోణీ కోసం కాచుకొని ఉంది. లీడ్స్‌లో చేతికందిన మ్యాచ్‌ను తన్నుకుపోయిన ఇంగండ్‌కు చెక్ పెట్టి సిరీస్‌లో నిలవాలని టీమిండియా భావిస్తోంది. ఎడ్జ్‌బాస్టన్‌లో ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆడడంపై సందేహాలు నెలకొన్న వేళ అసిస్టెంట్ కోచ్ రియాన్ టెన్ డస్చేట్ తుదిజట్టుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన తమ ప్రణాళికల గురించి, జట్టు కూర్పు గురించి వెల్లడించాడు.ఐదు టెస్టుల సిరీస్‌లో రెండోదైన ఎడ్జ్‌బాస్టన్ టెస్టు కోసం ఇంగ్లండ్ తుది జట్టును ప్రకటించింది. దాంతో, భారత జట్టులో ఎవరెవరు ఉంటారు? అనే ఆసక్తి అందరిలో మొదలైంది. బుమ్రాకు విశ్రాంతి నిస్తారా? కుల్దీప్ యాదవ్ ఎంట్రీ ఖాయమేనా? అనే ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్న వేళ డస్చేట్ తుదిజట్టుపై స్పష్టతనిచ్చాడు. బుమ్రా అందుబాటులోనే ఉన్నాడు. ఐదింటిలో అతడు కనీసం మూడు మ్యాచ్‌లు ఆడుతాడని మాకు ముందుగానే తెలుసు. వర్క్‌లోడ్‌తో ఇబ్బంది పడిన బుమ్రా కోలుకునేందుకు ఎనిమిది రోజుల సమయం దొరికింది.అయితే.. పరిస్థితులను బట్టి అతడి సేవల్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్నాం. సో.. ఎడ్జ్‌బాస్టన్‌లో బుమ్రా ఆడడంపై 24 గంటల్లో నిర్ణయం తీసుకుంటాం. ఇద్దరు స్పిన్నర్లు జట్టులో ఉంటారని కచ్చితంగా చెప్పగలను. జడేజా, కుల్దీప్, వాషింగ్టన్ సుందర్.. వీరంతా బ్యాటింగ్ చేయగల సమర్ధులే. కానీ.. ఎడ్జ్‌బాస్టన్‌లో పిచ్‌ను బట్టి ఈ ముగ్గురిలో ఇద్దరిని తీసుకుంటాం అని డస్చేట్ వెల్లడించాడు.




# సామ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్

## తనతో మధ్యాహ్నం కూర్చుంటే లేచే సరికి సాయంత్రం అవుతుంది..

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలకు కాస్త విరామం ఇచ్చినా, సోషల్ మీడియాలో మాత్రం ఎప్పుడూ ట్రెండింగ్‌లోనే ఉంటుంది. తరచూ ఫోటోలు, రీల్స్ షేర్ చేస్తూ అభిమానులను ఎంటర్‌టైన్ చేస్తోంది. నిన్నటికి నిన్న 'ఫుల్ అప్స్ చేయకపోతే కామెంట్స్ చేయొద్దు' అంటూ ఓ సెటైరికల్ పోస్ట్‌తో ఆకట్టుకున్న సమంత, తాజాగా తన డేలీ లైఫ్‌లోని విశేషాలను పంచుకుంది. మహానటి ఫేం కీర్తి సురేష్‌తో దిగిన ఫోటోను షేర్ చేస్తూ, "లంచ్‌కి మధ్యాహ్నం కూర్చుంటే, లేచేసరికీ సాయంత్రం అయిపోతుంది" అంటూ ఆ పిక్‌కి క్యాప్షన్ పెట్టింది. కీర్తి సురేష్ సమంతకి జిగిరీ దోస్త్ కాగా, వారు అప్పుడప్పుడు కలుస్తూ ఇలా సందడి చేస్తూనే ఉన్నారు.సమంతకి ఇండస్ట్రీలో చాలా మంది స్నేహితులు ఉన్నా, తరచూ కలుసుకునే సన్నిహితులు మాత్రం కొద్ది మంది మాత్రమే. అందులో కీర్తి సురేష్ ముందు వరుసలో ఉంటారు. వీరి స్నేహం 'మహానటి' సినిమా సమయంలో మొదలైంది. సినిమాలో కీర్తి సురేష్ లెజెండరీ నటి సావిత్రి పాత్ర పోషించగా, సమంత జర్నలిస్ట్ మధురవాణిగా కనిపించి అలరించింది.. ఈ సినిమా తర్వాత మొదలైన పరిచయం, ఇప్పటివరకు స్నేహంగా కొనసాగుతోంది. బీచ్ వాల్క్, పబ్ పార్టీలు, వెకేషన్లు వీరిద్దరూ కలిసి కనిపించడం చాలా కామన్. తాజాగా వీరిద్దరి లంచ్ మీట్ ఫోటో నెట్టింట వైరల్‌గా మారింది. "టూ క్యూటీస్ ఇన్ వన్ ఫ్రేమ్" అంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరు హీరోయిన్స్ తమ తమ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. సమంత ఇంటర్నేషనల్ సిరీస్ రక్త్ బ్రహ్మాండ్ కోసం పని చేస్తోంది.మరోవైపు తన నిర్మాణంలో మంచి సినిమాని తెరకెక్కించేందుకు పలు కథలు వింటుంది. ఇక కీర్తి సురేష్ విషయానికి వస్తే వరుస సినిమాలతో దూసుకుపోతున్నది. ఆమె నటించిన ఉప్పు కప్పురంబు చిత్రం విడుదలకు రెడీ అవుతుండగా, మరో ప్రాజెక్ట్ "రివాల్వర్ రీటా" షూటింగ్ దశలో ఉంది. వీరిద్దరు ఓ పక్క కెరీర్‌లో బిజీగా ఉంటూనే, మరో పక్క స్నేహానికి విలువ ఇస్తూ కలిసి గడిపే సమయం అభిమానులందరిని ఎంతగానో ఆకట్టుకుంటోంది.





# మరో ఇంట్రెస్టింగ్ మూవీతో వస్తున్న అల్లరి నరేష్..

## ఫస్ట్ లుక్ అదుర్స్

టాలీవుడ్‌లో మంచి టాలెంట్ ఉన్న ఆర్టిస్ట్‌లో అల్లరి నరేష్ కూడా ఒకరు. నటన పరంగా ప్రాణం పెట్టి ప్రేక్షకులకి మంచి వినోదం పంచేందుకు ఎంతో ప్రయత్నిస్తుంటారు. తన నటనతో ఎంత నవ్వించగలడో అంతే రీతిలో ఏడిపించగలడు ఈ అల్లరోడు. ఒకప్పుడు కామెడీ సినిమాలే చేసిన అల్లరి నరేష్ ఇప్పుడు జానర్ మార్చి సాలిడ్ కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తున్నాడు. ఇప్పుడు అల్లరి నరేష్ తన 63వ సినిమాతో బిజీగా ఉండగా, ఈ మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్ .అల్లరి నరేష్ తన కెరీర్‌లో సెకండ్ ఇన్నింగ్స్‌ను విభిన్న కథలతో విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నాడు. నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆయన మెహర్ తేజ్ దర్శకత్వంలో ఓ నూతన చిత్రంలో నటిస్తున్నారు. ఇది అల్లరి నరేష్ కెరీర్‌లో 63వ చిత్రంగా రూపుదిద్దుకుంటోంది. ఈ రోజు అల్లరి నరేష్ పుట్టిన రోజు సందర్భంగా, సినిమా యూనిట్ టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమాకు 'ఆల్కహాల్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ పోస్టర్‌లో నరేష్ ఆల్కహాలిజం లో మునిగిపోయినట్టుగా కనిపిస్తున్నారు. ఇది ఒక భ్రమ, వాస్తవికత మధ్య నడిచే కథ అని అర్థమవుతోంది. ఈ సినిమాను శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ మరియు సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రుహాని శర్మ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుండగా, గిబ్రాన్ సంగీతాన్ని అందిస్తున్నారు. వివిధ భావోద్వేగాలతో నిండి ఉండే ఈ సినిమా, అల్లరి నరేష్‌కి మరో హిట్‌గా నిలవనుందని సినీ వర్గాలు ఆశిస్తున్నారు.ఇక ఈ రోజు అల్లరి నరేష్ బర్త్ డే కాగా, ఆయనకి సోషల్ మీడియాలో అభిమానుల నుండే కాక సినీ ప్రముఖుల నుండి కూడా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

# గ్లామర్ ఫోజులతో మతిపోగొడుతున్న బేబమ్మ..

## అయినా పట్టించుకోని టాలీవుడ్..

ఉప్పెన సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ హీరోయిన్. అందం, అభినయంతో కుర్రాళ్ల మది దోచేసిన ఈ చిన్నది.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ తక్కువ సమయంలోనే బిజీగా మారిపోయింది. కానీ ఆమె నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయాయి.శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు చిత్రాలు మినహా.. మిగిలిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. దీంతో బేబమ్మకు ఆఫర్స్ తగ్గిపోయాయి. చివరగా శర్వానంద్ సరసన మనమే సినిమాలో కనిపించింది. ఈ మూవీ సైతం నిరాశ పరచడంతో ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది ఈ వయ్యారి.ప్రస్తుతం తెలుగు సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ వయ్యారి.. తమిళం, మలయాళం భాషలలోనే ఎక్కువగా నటిస్తుంది. ఇప్పుడు ఈ రెండు భాషలలో చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటుంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ వయ్యారి.. ప్రస్తుతం షేర్ చేసిన గ్లామరస్ ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.ఇన్నాళ్లుగా పద్దతిగా కనిపించిన బేబమ్మ.. ఇప్పుడు గ్లామర్ లుక్స్ తో మతిపోగొడుతుంది. ప్రస్తుతం కృతి శెట్టి చేతిలో ఎల్ఐకే, జీనీ సినిమాలు ఉన్నాయి. ఈ రెండు చిత్రాలపైనే ఈ బ్యూటీ అంచనాలు పెట్టుకుంది. అలాగే ఇదివరకే మలయాళంలో మొదటి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది.ఇక పై పాత్ర ప్రాధాన్యతకు తగినట్లుగా గ్లామర్ విషయంలో ఎలాంటి హద్దులు లేకుండా ఉండేందుకు ఆసక్తి చూపిస్తుంది బేబమ్మ.కానీ ఇప్పటికీ ఈ అమ్మడు ఒక్క సినిమా సైతం ప్రకటించలేదు. తెలుగులో ఈ అమ్మడుకు అవకాశాలు అంతగా రావడం లేదు. ఎక్కువగా తమిళంలోనే నటిస్తుంది.





# ఇక రెండేళ్లపాటు ఇక్కడే

పెళ్లి తర్వాత కెరీర్ పరంగా కాస్తంత నెమ్మదించిన అందాలభామ కీర్తి సురేశ్, ఇప్పుడు మళ్లీ స్పీడందుకున్నారు. కోలీవుడ్‌లో రెండు సినిమాలకు సైన్ చేసిన ఈ మహానటి.. టాలీవుడ్‌లోనూ రెండు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. వాటిలో ఒకటి విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన్' కాగా, రెండోది నితిన్ 'ఎల్లమ్మ'. రెండూ దిల్‌రాజు సినిమాలే కావడం విశేషం. కీర్తి సురేష్ 'మహానటి'లో విజయ్ దేవరకొండ 'ఆంటోని' అనే జర్నలిస్ట్‌గా నటించారు.అయితే.. కీర్తి సురేశ్‌తో కాంబినేషన్ సీన్స్ మాత్రం ఆ సినిమాలో ఉండవ్. ఆ విధంగా చూసుకుంటే కీర్తి, విజయ్ కలిసి నటిస్తున్న తొలి సినిమా ఇదే అవుతుంది. రవికిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రాయలసీమ నేపథ్యంలోసాగే యాక్షన్ ఎంటైర్టైనర్ అని సమాచారం. ఇక నితిన్ 'ఎల్లమ్మ' విషయానికొస్తే.. బ్లాక్‌బస్టర్ 'బలగం' తర్వాత వేణు యల్దెండి దర్శకత్వంలో రానున్న ఈ సినిమా.. ఆధ్యాత్మికత, సంప్రదాయ కళల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తున్నది. ఈ రెండు సినిమాల కోసం కీర్తి రెండేళ్ల పాటు డేట్స్ ఇచ్చిందట.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492